తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

18 మార్చి 2025

సంపుటి : 262

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

**ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు**

**ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం**

**డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్ తరంగాలు

తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ -మిగతా 2 లో

# బీసీ,ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం



**42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయం**

- బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బీఆర్ఎస్
- తానే నాయకత్వం వహిస్తానన్న సీఎం రేవంత్

హైదరాబాద్, తరంగాలు

రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ -మిగతా 2 లో


## తెలంగాణలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన



- మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం.. మా కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- రెవంత్‌రెడ్డి భాష పై అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, తరంగాలు

గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి -మిగతా 2 లో



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

**వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టీటీడి అనుమతి**

తిరుమల తరంగాలు

తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. -మిగతా 3 లో



## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేంవత్

హైదరాబాద్,తరంగాలు

రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి -మిగతా 2 లో



## బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

**-వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి**

**-బిసి బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి**

హైదరాబాద్, తరంగాలు

జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు -మిగతా 2 లో



## రంగంలో కేరళ డాగ్స్

**సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు**

**మృతదేహాలను గుర్తించే పనిలో కేరళ డాగ్స్**

నాగర్‌కర్నూలు, తరంగాలు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా -మిగతా 2 లో



## బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

**అసెంబ్లీ చర్చలో మంత్రి పొన్నం**

హైదరాబాద్, తరంగాలు

బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ -మిగతా 2 లో



## ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ

న్యూఢిల్లీ తరంగాలు

భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోదీతో భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును ఎదుర్కోవడంలో సహకారం పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు– సమాచారం. -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# బిసి,ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం

(మొదటి తరువాయి)

అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు– దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు– తెలుగు యూనివర్సిటీ–కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు– స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# తెలంగాణలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

(మొదటి తరువాయి)

మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

(మొదటి తరువాయి)

ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు– సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు– సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు. డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్–1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు– ఉద్యోగాల కల్పనతో పాటు– స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు పక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

(మొదటి తరువాయి)

అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉం సంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్లు– సీఎం చెప్పారు. 50? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు–లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు–లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు.

## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

(మొదటి తరువాయి)

ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ధ కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ–జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

## ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ

(మొదటి తరువాయి)

సమావేశం సందర్భంగా గబ్బార్డ్‌కు మోదీ గంగా జలం అందజేయగా.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం. అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు– భారత్–అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్థానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్‌తో పాటు– దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్‌తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

## రంగంలో కేరళ డాగ్స్

(మొదటి తరువాయి)

మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు– కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు– జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు– వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు, డీ 1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు తెలియజేశారు

## బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

(మొదటి తరువాయి)

రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.. అలాగే, అడ్వకేట్ జనరల్ గా బీసీలకు అవకాశం రావడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చి సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జడ్జి నియామకంలో కొలీజియంకు పంపే పేర్లలో అన్యాయం జరుగుతుంది.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు 7నుంచి 8 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాం.. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో 5 పదవులు ఉన్నాయి.. అలాగే, నల్గొండ జిల్లా నేతలకు ఒక్క ఇంట్లినే రెండు మూడు పదవులు ఉన్నాయని ఆరోపించారు.

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి తరువాయి)

టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

# ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యం

**-ఆరుబయట పక్షులకు,జంతువులకు నీటి తొట్లను ఏర్పాటు చేయాలి**

**-అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి,17మార్చి,తరంగాలు:** ప్రకృతిని కాపాడడం అంటే మన మనుగడను మనం కాపాడుకోవడమే అని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ నీరు (జలం) సర్వకోటి జీవి జీవనానికి



ప్రాణధారమని తెలిపారు.వేసవికాలం వస్తోంది..! మనుషులమైన మనకు నీళ్ళే కాకుండా అనేక రకాలైన ద్రవ పదార్థాలు,శీతల పానీయాలు తీసుకున్న ఒక్కొక్కసారి మనకు దాహం తీరదు. పశు పక్షాదుల గురించి ఆలోచించండి అని కోరారు. జంతువులకు,పక్షులకు నీళ్లు అందేలా చేయాలని వాటికి చెందాల్సిన నేచురల్ రిసోర్సెస్ ని, పరిసరాలను మనం విధ్వంసం చేసి మన అవసరాలకు మించి మన మనుగడకి వాడుకుంటున్నాం,అవి నీళ్లు లేక ఆహారం లేక అలమటిస్తున్నాయని,ఇక ఈ వేసవికాలంలో వాటిని రక్షించేందుకు కనీసం మనం మన ప్రయత్నం చేద్దామని,మన డాబాలు,బాల్కనీలలో,మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో వాటికి నీటి తొట్లను, కొన్ని రకాలైన దినుసులను వాటికి అందుబాటులో ఉంచినట్లయితే అవి వేసవి తాపానికి గురికాకుండా రక్షించ బడతాయని సూచించారు.మేము చేస్తున్నాం దయచేసి అందరూ సహకరించండి.వీలైనంత త్వరగా వాటికి నీటితోట్లను,ఆహార దినుసులను ఏర్పాటు చేద్దాం అని పిలుపునిచ్చారు.బడి పిల్లలకు, మహిళలకు, కాలనీ వాసులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

## ఆర్యుబి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

**సిపిఐ మండల సహయ కార్యదర్శి మంద భాస్కర్**



**కేసముద్రం, మార్చి 17, (తరంగాలు)** ఆర్ యు బి లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో ఆర్యుబి వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా నీటి ప్రవాహం ఉందని వలన అందులో విషపురుగులు తిరగడంతో ప్రజలు దాటేందుకు నానా కష్టాలు పడ్డారన్నారు. రైల్వే స్టేషన్ కు అవతలి వైపు, ఇతల వైపు అనుసందంగా దాదాపు 10 గ్రామాలు ఉన్నాయని అందులో ప్రజలు నిత్యం అటువైపు నుంచి ఇటు, ఇటువైపు నుంచి అటు ఉన్న ఆర్ యు బి ద్వారా ప్రయాణం చేశారన్నారు. మూతపడంతో వాహన చోదకులు, ప్రయాణికులు దాదాపు 5 కిలోమీటర్లు ప్రయాణం చేసి అవతల పోవడానికి నానా ప్రయాసలు పడుతున్నారని అన్నారు. అటువైపు రైల్వే మూడో లైను, ఇటు వైపు ఆర్ యు బి మరమ్మత్తులు చేపట్టడం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా, కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి-ఎమ్మార్పీఎస్



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఆత్మకూరు(ఎం) మండల తహాసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు లేకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం ద్వారా ఎస్సీలలోని మాదిగలకు, ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం జరిగుతుందని ప్రభుత్వం వర్గీకరణ చట్టం అమలులోకి తీసుకు వచ్చిన అనంతరం మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరడం జరిగింది. వర్గీకరణ సంపూర్ణమైన అమలు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు భూషి చంద్రయ్య మాదిగ, మామిడి అనిల్ మాదిగ,గజ్జెల్లి పవన్ మాదిగ, కానుకుంట్ల స్వామి మాదిగ, గట్టు బాబు కుమార్ మాదిగ, కదిరే శివ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న కంకర రోడ్డునీ బీటి రోడ్డుగా మార్చాలి

**-ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు**

**-నిరసన తెలిపిన సిపిఎం ఆత్మకుర్ (ఎం) మండల కమిటీ**



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా తుక్కాపురం నుండి రహీంఖాన్ పేట్ వరకు మెయిన్ రోడ్డు గుంటలను పూడ్చాలని, కంకర ఉన్నందున ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున వెంటనే బీటి రోడ్ వేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ మోత్కూర్ హైద్రాబాద్ కు ఎక్కువగా వాహనాలు వెళ్తుంటాయని, గుంటలు,కంకర రోడ్డు ఉండటంతో పక్కకు వెళ్లలేని పరిస్థితిలో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.సంవత్సరం నుండి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.ఆర్ అండ్ బీ అధికారులు తక్షణమే గుంటలను పూడ్చాలని , బీటి రోడ్డు వేయాలని కోరారు. గత సంవత్సర కాలంగా రహీంఖాన్ పెట్-తుక్కాపురం రోడ్డు నిర్మాణ పనుల జాప్యంతో చాలామందికి ప్రమాదాలు జరిగాయని, కాని ఇప్పటికి రోడ్డు పనులు పూర్తి కాలేదని దీనికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. తక్షణమే ప్రమాధాకరంగా ఉన్న గుంటలను పూడ్చటంతో పాటు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చెయ్యాలని, అదేవిధంగా రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని బస్సులు ఆపాలని, యాదగిరిగుట్ట డిపో, తొర్రూర్ డిపో మేనేజర్లకు వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. అయినా కూడా అధికారులు స్పందించడం లేదు. ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కలవల రమేష్, కన్నె బోయిన ఐలయ్య, జె సత్యం, కేశవులు, సామ వెంకటరెడ్డి,(సిఐటియు మండల కన్వీనర్)బడికే ఐలయ్య, వేపూరి బుగ్గ రాములు,తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతులకు తగ్గించిన పాల ధరను పెంచాలి



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా పిలుపు మేరకు పాడి రైతులకు తగ్గించిన పాల ధరను పెంచాలని పాలడేరిని అమ్మకాన్ని ఆపాలని, పంట ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు(ఎం)తహసిల్దార్కి మెమోరడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోప్ పర్సన్ బొబ్బల ఇంద్రా రెడ్డి, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య ,యాస వెంకట్ రెడ్డి, బీజేవైఎం నాయకులు సూర్య పవన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నరసింహారావు, నాయకులు గడ్డం స్వామి, ఎలిమినేటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 19 న కెవిపిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం

**జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి**



**కేసముద్రం, మార్చి 17, (తరంగాలు)** మహబూబాబాద్ కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 19న పెరమాండ్ల జగన్నాథ భవన్ లో నిర్వహిస్తున్నట్లు సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు. సోమవారం కేసముద్రం మండల కమిటీ సమావేశం లో రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా కుల వివక్ష అంటరానితనం గ్రామాలలో ప్రత్యక్షంగా పట్టణాలలో పరోక్షంగా కొనసాగుతుందని ఈ వివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటి తరం సిద్ధం కావాలని రామ్మూర్తి పిలుపునిచ్చారు ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా ప్రకటించుకుని కుల వివక్ష పై జరుగుతున్న ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు నేటికీ అనేక గ్రామాలలో దళితులకు గుడి ప్రవేశం లేదని ప్రభుత్వ పాఠశాలలో దళితులు మధ్యాహ్న భోజన వండితే తినకపోవడం పట్టణ ప్రాంతాలలో దళితులు కు ఇండ్లు అద్దెకు ఇవ్వడం లేదని అన్నారు నేటికీ కుల వివక్షత అంటరానితనం అనేక రూపాలలో కొనసాగుతుందని వీటిని పారద్రోలడానికి ఉన్న చట్టాలు జీవోలు, రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కెవిపిఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతర జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న తులసి మొగ్గ వెంకన్న బాద వెంకన్న మేకల మురళి బిక్షపతి గుండెల శారద బొంతర బోయిన సరిత పొన్నాల జ్యోతి గంద్రకోటి స్వప్న కాగిత ఉమా గొడుగు మునిత కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

**వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం కూనూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజికవేత్త,బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత చదువుల కొరకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చేయూత ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం కలిసి డా.శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేష్ బిఆర్ఎస్ యువజన నాయకులు నాగేంద్రబాబు, బాత్క అశోక్ , స్టూడెంట్ మిత్ర సంస్థ ఫౌండర్ చుక్కల రాము, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రిటైర్మెంట్ అయిన టీచర్లకు హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి






**-సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వంటవార్పు**

**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రిటైర్మెంట్ అయినా టీచర్లకు రెండు లక్షలు,ఆయాలకు ఒక లక్ష చొప్పున వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడిల సమస్యను పరిష్కరించాలని కోరుతూ 17 ,18 తేదీలలో వంట వార్పు మహాధర్నాలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి ఐసిడిఎస్ వ్యవస్థలో 50 సంవత్సరాల నుండి చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను తగ్గించి దేశం ఆర్థిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించేది పోయి అంగన్వాడి వ్యవస్థని నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని పీఎం శ్రీ పథకం ఎన్ ఈ పి నూతన జాతీయ విద్యా విధానం అమలు చేసి టీచర్లను హెల్పర్స్ ను ఇంటికి పంపియ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని దీనివల్ల ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే చర్యలే దీని వల్ల అంగన్వాడీ కేంద్రంలో టీచర్ హెల్పర్ అందించే సేవలను ప్రజలకు దూరం అవుతాయని ఇవేవీ కాకుండా కేవలం ప్రజలకు ఇస్తే సరిపోతుందని ప్రభుత్వం చెప్పకనే చెబుతున్నది. వీటితో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలు చేయాలని చూస్తున్నదని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలువేరు రమా కుమారి లు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నది.ఇవన్నీ అమలు జరిగితే రాష్ట్రంలో క్రమంగా ఐసిడిఎస్ బలహీనపడి శాశ్వతంగా మూతపడే ప్రమాదం ఉన్నది.పేద ప్రజలతోపాటు అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ కు నష్టం కలిగించే ఈ నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని మొబైల్ అంగన్వాడి సెంటర్ రద్దుచేసి ఐసిడిఎస్ సేవలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని పక్క భవనాలు మౌలిక వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధమ్మ సునీత , వసంత, ఉమా, పద్మ, ప్రమీల , షాహిదా,రుక్మిణి, కళ్యాణి, మంజుల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఎస్సైకి ఫిర్యాదు



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం జర్నలిస్ట్ లపై ఆదివారం రోజు రాత్రి సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన పర్శ నరేష్, భాస్వరాజు అనిల్ తదితరులపై చర్యలు తీసుకోవాలని ఆలేరు ప్రెస్ క్లబ్ తరపున ఎస్సై రజినీకర్ణీ కలిసి ఫిర్యాదు చేసిన జర్నలిస్టు ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో కానీ బహిరంగంగా గాని వర్కింగ్ జర్నలిస్ట్ లను అవమాన పరుస్తూ కించపరిచే వ్యాఖ్యలపై సహించేది లేదన్నారు. జర్నలిస్ట్ సంఘాలు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మొరిగాడి మహేష్, జూకంటి అనిల్, ఎర్ర జాన్సన్, ఎండీ షానుర్ బాబా, సామల సిద్ధులు, ఆరే భాను ప్రసాద్, తోట మల్లయ్య, మల్లెలకల రవి, కూళ్ల సిద్దులు,వంగరి శివకుమార్, సీసా సాయికుమార్, బైరి విశ్వనాథం గౌడ్, గుండు మహేందర్, గుండు మధు, చింతకింది వెంకటేశ్వర్లు, ఎలగల శ్రీను, కొంతం సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి డీసీపీని కలిసిన దాసరి తిరుమలేష్




**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డీసీపీ ఆఫీస్ లో నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీగా వచ్చిన అక్షాంశ్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందచేసి జిల్లాలోని పెండ్డింగ్ ఎస్సి ఎస్టీ కేసులపై మరియు ఎస్సి ఎస్టీ కేసుల పరిహారాల అంశాలతో పాటు పలు విషయాలు చర్చించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ ఆన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్.వారితోపాటు బర్రె సుదర్శన్ డివి అండ్ ఎంసీ మెంబర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 17,(తరంగాలు):** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఇటీవల అన్నం బ్రహ్మారెడ్డి అభిమాని గాదే యాదగిరి మరణించగా వారి అభిమాని కుటుంబానికి అండగా నిలిచి రూ 5000ఆర్థిక సాయం చేసిన అన్నం బ్రహ్మారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పందిబోయిన యాకయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మాచెర్ల మహేందర్,మాజీ వార్డ్ సభ్యులు గౌడ సంఘ సర్పంచ్ గుండెబోయిన సతీష్, మాజీ వార్డ్ సభ్యులు నక్క అజయ్, గాదే సంపత్, ముదిరాజ్ సంఘ పెద్దలు అన్నెపు కుమారస్వామి యూత్ సభ్యులు గాదే లక్ష్మణ్, పాక చిరంజీవి, గుండెబోయిన నాగేష్, అన్నెపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు, ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా అన్నం బ్రహ్మారెడ్డికి బాధిత కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** భారత దేశంలో పాలించిన ప్రధాన మంత్రుల కంటే ఈ పది సంవత్సరాల్లో ప్రధాన మంత్రి మోడీ130 లక్షల కోట్ల అప్పులు చేశారు. బీసీ అంశం మాట్లాడమంటే మోడీ అంశం గురించి మాట్లాడటం ఏంటి. ఇంత అప్పు చేసి భారతదేశాన్ని ఎక్కడ తాకట్టు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. మా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా బీసీ కులగణన చేయాలనే సంకల్పన్నీ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. మా రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ప్రతి రాష్ట్రంలో కులగణన జరిగేది. కులగణన వల్ల ప్రతి కుటుంబము యొక్క వివరాలు ఎక్స్ రే లాగా సమాచారం ఉంటుందని కులగణన చెప్పటడం జరిగింది. రేవంత్ రెడ్డి బీసీల గురించి ఆలోచించి బీసీ బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంలో బీసీల కోసం మాట్లాడకుండా మోడీ గురించి ఎలా మాట్లాడుతారు. గత పది ఏళ్లలో బీసీలను అనగదొక్కారు.ఇప్పుడు బీసీ బిల్లుపై చర్చలో కూడా బీసీల కోసం మద్దతు ఇవ్వకపోవడం ఏంటని అన్నారు. రేవంత్ రెడ్డి చేసిన బీసీ కులగణనకు మా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశ పెడుతున్న బిల్లుకు మద్దత్తు ఇవ్వాలన్నారు.

# ఎండిపోయిన వరి పంటలను పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**-ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి యాభై వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**-సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)డిమాండ్**




**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** వ్యవసాయాన్ని నమ్ముకొని వేలకు వేలు పెట్టుబడులు పెట్టి వరి సాగు చేసిన రైతులు సాగు నీరు అందక పోవడంతో వేలాది ఎకరాల వరి పంట ఎండిపోవడంతో గుండెలు బాదుకుంటూ మానసిక వేదనకు గురవుతున్నారని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నదని, ఇప్పటికైనా ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించే విధంగా అధికారులను గ్రామాలకు పంపించి శాస్త్రీయ పద్ధతుల్లో నష్ట పరిహారాన్ని అంచనా వేసి ఎకరాకు యాభై వేల రూపాయలు చెల్లించాలని,లేనట్లయితే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లేపు అడివయ్య, బేజాడి కుమార్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదగిరిగుట్ట మండలం కాచారం, సాదువెల్లి గ్రామాలలో ఎండిపోయిన వరి చేలను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)జిల్లా కమిటీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వరి ఎండిపోయిన బాధిత రైతులను, వారి వరి పోలాలు పరిశీలించగా కన్నీళ్లు, పెడ బొబ్బలు తప్ప చేసేదేమీ లేక నిలువునా కుమిలి ఏడుస్తున్నారని, గుండెలు అవిసేల రోదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు నేడు వేలాది ఎకరాలలో పంటను కోల్పోతే పట్టించుకోకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత కష్టాలకు,ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ప్రజా సంఘాల నాయకులు బర్మ బాబు, వగ్గు మల్లయ్య,సుంచు రాములు, పారెల్లి మల్లయ్య, పారెల్లి చంద్రయ్య,పారెల్లి వెంకటయ్య, వంటేరు రాంరెడ్డి, విజయకుమార్, పారెల్లి సుధాకర్, పారెల్లి వీణ, మేకల వెంకటేష్, పాకాల నరేష్, గడ్డం మంకయ్య, చిరబోయిన కొమరయ్య, సంపత్ ,జాలిగం మల్లయ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలి...

**-ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య..**

**-టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు...**



**కేసముద్రం,మార్చి 17, (తరంగాలు)** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు చక్కగా రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం10వ, తరగతి చదివిన విద్యార్థులకు పాఠశాలలో 9వ,తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అధ్యక్షతన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ.. 10వ, తరగతి విద్యార్థులు నిర్భయంగా వార్షిక పరీక్షలు రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించి, లక్ష్యాన్ని సాధించడం తోపాటు తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా నూతన వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరు కాగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు చూపరులను విశేషంగా అలరించాయి. నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామ నివాసి పల్లపోతుల లక్ష్మీ నరసయ్య టెన్త్ క్లాస్ విద్యార్థులతో పాటు విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు, టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్కేల్స్, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశబోయిన వెంకన్న, ఎస్. నరేష్ కుమార్, జి. శ్రీనివాస్,జి.గోపికృష్ణ,ఎం. జావేదుల్ల బేగ్,టి.భార్గవి, ఎండి ఫహీమ్,జె. వీరస్వామి, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గౌరాయపల్లిలో అటల్ బీహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాలు





**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో తేదీ: 30/03/1981లో అటల్ బిహారీ వాజపేయి గ్రామపంచాయతీ భవనం మరియు స్కూల్ బిల్డింగ్ ప్రారంభించారు. అప్పుడు ఉన్న సర్పంచ్ జిన్న రామ్ రెడ్డి వాజపేయిని గ్రామంలోకి తీసుకురావడం జరిగింది. కావున సోమవారం రోజు బిజెపి ఆల్ ఇండియా కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్, పడాల



శ్రీనివాస్, ఈ ప్రోగ్రాం కన్వీనర్ బడుగు జహంగీర్ ,యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి, సత్యనారాయణ కలిసి జిన్నా రామిరెడ్డి సతీమణి జిన్నా సుందరమ్మని వారి ఇంటి వద్దకు వెళ్లి కలిసాము సుందరమ్మ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ జిన్నా రామ్ రెడ్డి వాజపేయితో ఎంతో సన్నిహితంగా ఉండే వారు అని చెప్పడం జరిగింది. అనంతరం సుందరమ్మకి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా కల్లూరి మల్లారెడ్డి, కుందారపు బాల నరసయ్యని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెందా మహేందర్, మండల కన్వీనర్ ప్రసాద్, బూత్ అధ్యక్షుడు నల్ల పోశెట్టి, బరిగె యాకూబ్ ,ఉదయ్, నారాయణ, సత్యనారాయణ, శ్యామ్, కృష్ణ, విష్ణు, నగేష్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 48 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

**-ఈ ఏడాదిలో 290 మొబైల్ ఫోన్లను రికవరీ**

**-అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్**



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి/17(తరంగాలు) ఖమ్మం :** పోగొట్టుకున్న 48 మొబైల్ ఫోన్లను (సి ఈ ఐ ఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ తెలిపారు.బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు 7 లక్షల విలువ గల 48 ఫోన్లను ట్రేస్ చేసి,నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు.ఈ ఏడాది ఇప్పటికే 680 మొబైల్ ఫోన్లు పోగొట్టు కున్నట్లు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 582 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి 290 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని,ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న.... నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు.మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ నోడల్ ఆఫీసర్ ఏసీపీ వెంకటేశ్,ఎస్సై సత్యనారాయణ,హెడ్ కానిస్టేబుల్ హెమనాధ్ ,కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుల్ శ్రీను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఉద్యోగ నోటిఫికేషన్ ఫలితాలు ఉద్యోగ నియామకాలు తక్షణమే నిలిపివేయాలి

**-ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలి**

**-నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్**



**ఖమ్మం జిల్లా బ్యూరో మార్చి/17(తరంగాలు) ఖమ్మం: నేలకొండపల్లి:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ దీక్షలు చేపట్టారు.ఉద్యోగాల నోటిఫికేషన్లు ఉద్యోగాల ఫలితాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలను కాసాని నాగేశ్వరరావు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బి ఆర్ టి యు) ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ప్రారంభించారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 2025 మార్చి 17 నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ దీక్ష శిబిరంలో నాయకులు మాట్లాడుతూ జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి గతంలో ఉన్నటువంటి పొరపాట్లను సరిచేసి గ్రూపులుగా కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరించి చట్టం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది.మాదిగలకు అన్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రభుత్వం చిత్తశుద్ధితోటి ఉండి ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే మిగతా ఉద్యోగ నోటిఫికేషన్ కానీ ఉద్యోగ నియామక ప్రక్రియ గాని మొదలు



పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఫలితాలు నియామకాలు తక్షణమే నిలిపివేయాలని కోరుతూ లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ తోళ్ల వెంకన్న మాదిగ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పులిపాటి ప్రకాష్ మాదిగ పొట్ట పెంజరా బాలస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు వడ్లమూడి ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి తోళ్ల వీరస్వామి, మాదిగ సీఎం నాయకులు కె.వి.ఎస్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మైనారిటీ మండల నాయకులు ఎస్ కే సుభాను,బొడ్డు వెంకటేశ్వర్లు బిసి,పొట్ట పెంజర ఏసు,తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం అందచేత



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గల మంచినీటి సమస్యను తీర్చుటకు గాను గ్రామంలో గల నల్లాల భావి నుండి గ్రామంలోకి పైపులైను నూతనంగా ఏర్పాటు చేసి మోటారు బిగించి మంచినీరు ఇవ్వవలసిందిగా కలెక్టర్ ని కలిసి విన్నవించుకున్నారు. అలాగే గ్రామంలో గల దేవాలయాలు అభివృద్ధి మరియు గ్రామంలోని వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొత్కూరి ఐలయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి,ప్రధానకార్యదర్శి చాడ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని డైరీ ముందు నిరసన



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో మదర్ డైరీ పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని పాలు లీటరుకు నాలుగు రూపాయలు ప్రభుత్వ ప్రోత్సాహకం అందించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మండలంలోని ప్రజలు ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పంట పొలాలు నీరు లేక ఎండి పోతున్నాయని సకాలంలో పాల బిల్లులు రాకపోవడం వల్ల రైతులు నిత్యవసర వస్తువులను కోనుగోలు చేయటానికి కూడా అప్పులు చేయవలసిన దుస్థితి ఏర్పడింది. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని రాజపేట బిజెపి మండల శాఖ డిమాండ్ చేయడం జరుగింది.

# ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా



**ఆలేరు ఆర్సీ, మార్చి 17(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా చాంద్ పాషాను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఉపేందర్ సమక్షంలో మండల కమిటీని ఎన్నిక నిర్వహించారు.మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా, ఉపాధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య, కోశాధికారిగా మాధవి,సహాయ కార్యదర్శులుగా కల్యాణి, స్వాతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు మల్లేష్, పెంటయ్య, కర్ణాకర్, ఉపేందర్, కవిత,జయలక్ష్మి,లలిత,భవాని, రవి లుపాల్గొన్నారు.

# పంట కాలువలను పరిశీలించిన మండల అధికారులు.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటి కొరతపై మండల స్థాయి కమిటీ లో సభ్యులైన తహసీల్దార్, ఏ. ఈ. నీటిపారుదల, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పంటకాలవులను పరిశీలించుట జరిగింది. మండల పరిధిలో ఎస్సారెస్పీ కాలువ వారబంది విధానం నడుస్తోంది కావున అట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవలసిందిగా తెలుపుతూ మండలం లో సాగునీటికి కానీ తాగునీటి కి కానీ సమస్యలు వొచ్చినప్పుడు తమ దృష్టికి తీసుకుని వొస్తే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వి ఎస్ లక్ష్మిపురం లోని కొత్తచెరువు కట్టను పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు తగు సూచనలను చేయడం జరిగింది.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్





**వర్ధన్నపేట ప్రతినిధి,17మార్చి, తరంగాలు:**
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మండల మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మామ గోనె నారాయణ రావు దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపెల్లి సోమేశ్వర రావు మరణించగా సోమవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,మాజీ వైస్ ఎంపీపీ చొప్పరి యాకలక్ష్మి సోమయ్య,నాయకులు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య,సిందెం లక్ష్మి నారాయణ, తదితరులు ఉన్నారు.

# పాతగుట్ట యాదగిరిపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసమై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

**-బిజెపి ఆధ్వర్యంలో పాతరోడ్డులో ఉన్నటువంటి అఖిల భారత పద్మశాలి సత్రం నుండి యాదగిరిపల్లి చౌరస్తా వరకు భిక్షాటన చేసి నిరసన ప్రదర్శనలు**



**మార్చి 17 (తరంగాలు)**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సోమవారం రోజున బిజెపి ఆధ్వర్యంలో పాత రోడ్డులో ఉన్నటువంటి అఖిల భారత పద్మశాలి సత్రం నుండి యాదగిరి పల్లి చౌరస్తా వరకు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో పాతగుట్ట యాదగిరి పల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి వాహనాల రాకపోకకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. దాంతోపాటు రోడ్డు మీద ఉన్నటువంటి దుకాణదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా అధికారులు, ప్రభుత్వం వ్యవహరిస్తోంది.ప్రజల దగ్గర నుండి ముక్కు పిండి మున్సిపల్ టాక్స్ లు వసూలు చేస్తున్నప్పుడు రోడ్డు వేయడానికి ఏమి ఇబ్బంది అవుతుందని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేకి ప్రజల అవస్థలు కనిపించడం లేదా! మీరు ఒకరోజు కార్లు వదిలేసి బైక్ మీద పట్టణం మొత్తం తిరిగితే అప్పుడు తెలుస్తుంది మీకు ఈ ప్రజలు పడే బాధలు. ఇప్పటికైనా తమరు మేల్కొని పట్టణంలో రోడ్లను మరమ్మత్తు చేపట్టి పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో ప్రజలు ఏ ఒక్కరు కూడా మున్సిపల్ టాక్స్ లు చెల్లించవద్దని ప్రజలను కోరుతున్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)**
పట్టణ కేంద్రనికి చెందిన పేర్ల లావణ్య లక్ష్మణ్ దంపతులచే నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశం సందర్భంగా జరిగిన హోమం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంనకు హాజరై నూతన పట్టు వస్త్రాలు బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత దంపతులు, ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్ మాధురి దంపతులు మరియు బొడ్డుపల్లి రమేష్ కుటుంబ సభ్యులు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి





**-జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు).....లెనిన్ వత్సల్ టొప్పో.**

**-ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)**
సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి తో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సోమవారం మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని, తను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు, ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య గుమ్మూనురు శివారు లోని 287 సర్వే నందు ఉన్న తన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గర్లోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన (69 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు,సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి,జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**-మండల వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు ఎండిపోయిన పంటలను పరిశీలన అంచనా వేసి ఎకరానికి 50 వేలు నష్టపరిహారం అందించాలి**

**-సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బొలగాని జయరాములు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు డిమాండ్**




**ఆలేరు ఆర్సీ, మార్చి17(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం గిరిబోయిన గూడెం గ్రామంలో సాగునీరు అందగా ఎండిపోయిన వరి పంటల రైతులు విద్యాధర్ రెడ్డి,పీసరి వెంకటరెడ్డి, పన్నాల దేవేందర్ రెడ్డిల పంట పొలాలతో పాటు పలు రైతుల ఎండిన వరి పంటను సిపిఎం పార్టీ మోటాకొండూరు మండల బృందం స్థానిక రైతులతో కలిసి పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీరు అందక ఎండిన వరి పంటను మోటాకొండూరు మండల వ్యాప్తంగా ప్రభుత్వ అధికారులు పంట పొలాల వద్దకు వెళ్లి పరిశీలన చేసి పంట అంచనా వేసి నష్టపరిహారం 50, వేలు అందించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క రైతులు ఎనిమిది ఎకరాలు నాలుగు ఎకరాలు ఐదు ఎకరాలు పంట పెడితే అందులో రెండు ఎకరాలు ఎకరం మాత్రమే పారుతుందని మిగతాది మొత్తం పూర్తిగా ఎండిపోయిందని రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ముందు చూపు లేకుండా, యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం, అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం , నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని సమస్యలు పరిష్కరించకుంటే , మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డేబో యిన మహేందర్ , రైతు సంఘం నాయకులు వంగపల్లి సాయిలు, కొల్లూరి రమేష్, మారబోయిన ఉప్పలయ్య, పీసరి వెంకటరెడ్డి, సుధాకర్, విద్యాధర్ రెడ్డి, నాగరాజు, వరప్రసాద్ ,నగేష్, శ్రీహరి, చీరాల ఉపేందర్ బాబు , బందెల పోచయ్య ,యాదయ్య, బరిగెల వీరయ్య, పీసరి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ





**ఐనవోలు/రఘునాథపల్లి,17మార్చి,తరంగాలు:**
పలు మృతుల కుటుంబాలను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించారు. ఐనవోలు మండలం పంథిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి దంపతులు మృతుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రఘునాథపల్లి మండలం కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు (పాక్స్) చీమలపాటి రవీందర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన వెంట జనగాం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శాశ్వత తాగునీటి సౌకర్యంకు ఏర్పాట్లు





**-ఆసుపత్రి వైద్యుల సొంత ఖర్చులతో తాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేస్తున్నాం**

**-మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరాము**

**-ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**

**-ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్**

**వర్ధన్నపేట ప్రతినిధి,17 మార్చి,తరంగాలు:** వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయకుమార్ తెలిపారు. ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యం లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త కథనాలకు ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ స్పందించారు.గత సంవత్సర కాలంగా ఆసుపత్రిలో నీటి సౌకర్యం లేక అనేక



ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు తమ సొంత ఖర్చులతో ఆసుపత్రిలో శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో శాశ్వత తాగునీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. తాగునీటి సౌకర్యం కోసం మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ ను సంప్రదించామని ఆస్పత్రికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. అందుకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆసుపత్రికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. గత సంవత్సర కాలంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వర్ధన్నపేట చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నామని వైద్య సేవలతో పాటు ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనే విధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే గత పది రోజులుగా తమ సొంత ఖర్చులతో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఇకముందు ఆసుపత్రిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు శాశ్వత పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తము వచ్చే రోగులకు వారితో వచ్చే కుటుంబ సభ్యులకు తగిన సేవలు అందించడానికి ఆసుపత్రి సిబ్బంది సిద్ధంగా ఉందని ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికత


**-నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగం రాజీవ్ యువ వికాసం పథకం**

**-రాజీవ్ యువ వికాస పథకానికి యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలి**

**-కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి**

**-సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి,ఎమ్మెల్యే నాగరాజు లకు ఎస్సీ ల తరపున కృతజ్ఞతలు**

**వర్దన్నపేట ప్రతినిధి,17మార్చి,తరంగాలు:** తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి 3 లక్షలు అందించనున్నదని,ఇది యువత సాధికారత కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దార్శనికత అని కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి అన్నారు.సోమవారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి మాట్లాడుతూ మార్చి 2025 నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా,తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించిందని దీని ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ



పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.వరంగల్ జిల్లాలోని యువతీ,యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతీ యువకులకు తెలియచేయాలని కోరారు.రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

**-శంతన్ రామరాజు**

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్టకార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నాడు. సోమవారంనాడు శనిగపురం జిల్లాపరిషత్ హైస్కూల్లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. శనిగపురం పాఠశాలలో పోయినేడు పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం విజయం సాధించడం గొప్పవిషయమన్నారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులకు జూమ్ క్లాసుల ద్వారా ఉదయం 4 గంటలకే నిద్రలేపి స్టడీ క్లాసులు నిర్వహించడం విద్యార్థులపట్ల ఉపాధ్యాయుల చిత్తశుద్ధిని తెలుయజేస్తోందని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు సమయపాలన, ఆర్థిక క్రమశిక్షణ



లాంటి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రుల కలలను, చదువు చెప్పిన గురువుల గౌరవాన్ని, మన ఆశయాలను నిజం చేసుకోవచ్చని హితవు పలికారు. పెద్దలపట్ల, సమాజం పట్ల, దేశంపట్ల ఎప్పుడూ ప్రేమను కనబరుస్తూ ముందుకెళ్లాలని అన్నారు. మనం చదివినా, ఆడినా, పాడినా ఏపనిచేసినా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకెళ్లాలని ఉద్బోధించాడు. నీడకు భౌతిక రూపం లేకపోయినా అది మనల్ని వెన్నంటే ఉంటుందని అలాగే ఉన్నత చదువుకు భౌతిక రూపం లేకపోయినా మన జీవితాన్ని నిర్దేశిస్తుందని అన్నాడు. ఆడుతూపాడుతూ పదోతరగతి పూర్తిచేసుకుంటున్న విద్యార్థులు ఇకనుండి తమభవిష్యత్తును తామే డిజైన్ చేసుకోవాలన్నారు. ఏదేమైనా శనిగపురం ప్రభుత్వ పాఠశాల చదువు, సంస్కారం, ఉత్తమ ఫలితాల్లో మానుకోట జిల్లాకే తలమానికంగా ఉంటుందన్నారు. విద్యార్థులపట్ల అమిత శ్రద్ధాసక్తులు కనబరుస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. అనంతరం నూరురుశాతం హాజరుపట్టిక సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు కరతాలధ్వనుల మధ్య ఐదువేల రూపాయల పారితోషకం ప్రకటించారు.ఇంకా ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది జి. వెంకన్న, చాగంటి ప్రభాకర్, బి. వెంకన్న, చైతన్య, పర్వతాలు, మంజులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ పాఠశాలలో ఏడుగురు విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆర్.బి.ఎస్.కె ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల, బాలికలకు ఫిబ్రవరి 17వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ నందు నిపుణులైన కంటి వైద్యులచే విద్యార్థులకు కంటి చూపు పరీక్షలను నిర్వహించగా సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హై స్కూల్ లో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ చేతుల మీదుగా ఏడుగురు విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కంటి చూపు పరీక్షలను విద్యార్థులకు నిర్వహించగా అందులో 633 మంది విద్యార్థులకు సూక్ష్మంగా కంటిలోపాలున్నట్లు గుర్తించి వారందరికీ కూడా కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు, మొదటి విడతగా 274 మంది పిల్లలకు అద్దాలను పంపిణీ చేయుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ నరసయ్య, నోడల్ అధికారి డాక్టర్ కుమార్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య లత, ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, ఏఎన్ఎం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కి ధర్మారావుపేట గోటి కోటి తలంబ్రాలు

**-ఆలయానికి అప్పగించిన ఉమామహేశ్వర సేవా సమితి సభ్యులు**

**-మహా ప్రసాదానికి రెండు క్వింటాల బియ్యం అందజేత**





**గణపురం మార్చి 17,తరంగాలు:** ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ఒలిచిన గోటి కోటి తలంబ్రాలను సోమవారం భద్రాచలం అధికారులకు అప్పగించారు. భద్రాచలం పురవీధుల్లో ఊరేగింపు అనంతరం స్వామి వారి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గోటి తలంబ్రాలను ఆలయ అధికారి ఏఈఓ కు అందజేశారు. గోటి తలంబ్రాలతో పాటు శ్రీరామనవమికి మహా అన్నదాన ప్రసాదం కొసం రెండు క్వింటాళ్ల బియ్యం విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమం దాదాపు 100 మంది సేవకులుగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని శ్రీ ఉమామహేశ్వర సేవాసమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల దామోదర్ దేనికి రాజేందర్ కనికల శివకృష్ణ కురిమిళ్ళ తిరుపతి పనికెళ వసంత పోలు రాజమ్మ తదితర సేవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా మాట్లాడింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**-కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి**



**గణపురం , మార్చి 17తరంగాలు:** మాజీ మంత్రి జగదీష్ రెడ్డి స్పీకర్ పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని,ఈ సస్పెన్షన్ అక్రమం,అన్యాయం అని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సభ సంప్రదాయాలు ఎక్కడ కూడా ఉల్లంగించలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని అదే విదంగా దళితులపట్ల గాని దళిత ప్రజా ప్రతినిధుల పట్ల గాని అనుచితంగా అమర్యాదగా మాట్లడింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా బిఆర్ఎస్ పార్టీ మిద ఏడవడం ఎందుకని ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని , ఇంకా ప్రతిపక్షాల్లోనే ఉన్నామనే భ్రమలో కాంగ్రెస్ పార్టీ ఉందని వారు విమర్శించారు.అలాగే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చెశారు....

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ప్రవీణ్ను హత్య చేసిన వ్యక్తులను రిమాండ్ తరలింపు

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్, (తరంగాలు):** ఈ నెల 14వ తేదీన హెూలీ పండుగ రోజున తీగారం గ్రామంలో గోనే ప్రవీణ్ (28) సంవత్సరాలు అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన నిందితులు జంగిలి బాలరాజు, జంగిలి అనిల్, జంగిలి రాజశేఖర్, జంగిలి ప్రశాంత్ అనే నలుగురు నిందితులను జాఫర్గడ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించ నైనది.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోడ రాహుల్ జ్ఞాపకార్థం బోడ బావ్ సింగ్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బోడ బావ్ సింగ్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నంత స్థాయిలో ఎదగాలని పై చదువులు మంచిగా చదువుకోవాలని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని ఇప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్ సుఖంగా ఉంటుందని అన్నారు. మన తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు వారి యొక్క కష్టం వృధా కాకుండా సమయపాలన పాటించి చదువుపై దృష్టి సాధించాలని కోరడం జరిగింది. చదువుకుంటే మంచి ఉద్యోగాలు వస్తాయి అలాగే వ్యాపార రంగంలో రాణించవచ్చు ఇలాంటి మంచి కార్యక్రమం చేయాలంటే అందరూ ముందుకు రారు చదువు విలువ ఏంటిదో నాకు తెలుసు కాబట్టి నేను మీకు ఈ సహాయం చేయాలని ముందు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి ఉపేందర్ రావు , బోడబావ్ సింగ్ నాయక్, బోడ అనిల్ కుమార్, బోడ రమేష్ నాయక్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘోర రోడ్డుప్రమాదం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** గూడూరు మండలం, బొద్దుగొండ సమీపంలో నున్న గండి తండ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం. భూపతి పేట సబ్ స్టేషన్లో విధులు ముగించుకొని తిరిగీ ఇంటికి వస్తుండగా. యశ్వంత్ తల పై నుండి దూసుకెళ్లిన గుర్తుతెలియని వాహనం. మృతుడు ది తొర్రూర్ మండలం పోలేపల్లి.

# మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలి

**-పరకాల డివిజన్ సమాచార హక్కు రక్షణ చట్టం అధ్యక్షుడు నేరెళ్ల అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో**

**-పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు అందజేత**



**పరకాల/మార్చి 17 తరంగాలు:** పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరకాల నియోజక వర్గం నడికూడ మండల కేంద్రంలోని నార్లపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సమాచార హక్కు రక్షణ చట్టం పరకాల అధ్యక్షుడు నేరెళ్ళ అనిల్ గౌడ్ 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు,పెన్సిల్ అందజేశారు. అనంతరం అనిల్ గౌడ్ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. నర్సంపేట ఆర్టీఐ ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ తో వుండాలని తెలియజేశారు. నర్సంపేట ఆర్టీఐ ప్రధాన కార్యదర్శి వల్లే రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి దండ్రుల , ఉపాధ్యాయులు ఆశయాలను ,నెరవేర్చాలని కోరారు. నర్సంపేట ఆర్టీఐ మాజీ యూత్ కన్వీనర్ అడ్డ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది తుచ తప్పకుండా పాటించాలని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్ లో ఉపాధ్యాయుల గర్వించే స్థాయి లో వుండాలని కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సాయం చేసినందుకు సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని మాట్లాడారు

# వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటి కొరత లేదు





**-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ**

**-ఆసుపత్రిలో సిబ్బందికి, రోగులకు బోర్ వెల్ ద్వారా నీటి సౌకర్యం కల్పిస్తున్నాం**



**వర్ధన్నపేట ప్రతినిధి,17మార్చి,తరంగాలు:** వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తాగునీటి కొరత లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలనుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పర్యటించి హాస్పిటల్ లో ఉన్న తాగునీటి సమస్యపై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపి పేషెంట్ల కొరకు నిర్మించిన ఆర్ఓఆర్ లో ప్రతిరోజు పురపాలక శాఖ నుండి వాటర్ ట్యాంకర్ తెప్పించి ప్రజలకు అందించడం జరుగుతుందని,మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలను తీర్చడానికి వాటర్ ప్లాట్ఫామ్ నిర్మించి దానికి సంబంధించిన ట్యాంక్ కూడా తేవడం జరిగిందని తెలిపారు. త్వరలో ఆ ట్యాంక్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరం అందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి ఇక్కడ ఎలాంటి నీటి సమస్య లేదు సిబ్బందికి మరియు వార్డులోని పేషెంట్లకు బోర్ వెల్ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. బోర్ వెల్ ద్వారా తగిన నీటిని అందించలేక ఉండడం వలన దానిని త్వరలో రిపేర్ చేసి నిరంతరం నీటిని అందించడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వార్డులను సందర్శించి పేషెంట్ల ద్వారా నీటి సమస్య గురించి తెలుసుకోవడం జరిగిందని పేషెంట్లు కూడా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి నీటి సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తామని,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని దానికి సంబంధించిన వారి పేర్లతో సూచించిన నోటీసు బోర్డు కూడా పెడుతున్నామని చూపించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ అనిల్ కుమార్,ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత దేశ పత్రికలు,మీడియా చూపు మానుకోట వైపు.

**-107 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోకపోతే భారతదేశ మీడియా మానుకోట వైపు చూసేటట్టు ఉద్యమం.**

**-భగత్ సింగ్ విసిరిన పొగ బాంబే మాకు ఆదర్శం - భవిష్యత్తులో జరిగే పరిణామాలకు జిల్లా అధికారులే బాధ్యత వహించాలి.**

**-లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు... గుగులోతు భీమా నాయక్.**

**-జాయింట్ కలెక్టర్ లెనిన్ వత్సల్ కు తోప్పో మరోసారి వినతి పత్రం అందజేశారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ నిన్ననే సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.**

**-కబ్జాదారుడు కాంగ్రెస్ నేత అవ్వడంతో సహకరిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్యేలకు తగిన రీతిలో బుద్ధి చెప్తాం.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** గత మూడు నెలల నుండి మానుకోట పట్టణ నడిబొడ్డున వ్యవసాయ మార్కెట్ ఎదురుగా 107 సర్వే నెంబర్ ఎకరం 34 గుంటల ప్రభుత్వ భూమిని భూ బకాసురుడు కబ్జా చేసుకుని అనుభవిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అతనిపై జనవరి నెలలో జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులకు, భూ పరిపాలన అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోకపోవడం అంటే దుర్మార్గమైన చర్య అని ఇది ప్రజా పాలన కాదు పచ్చి బూటకమైన పాలన అంటూ లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ స్పష్టం చేశారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో ప్రజా పాలన గ్రీవెన్స్ లో మరోసారి జిల్లా జాయింట్ కలెక్టర్ లెనిన్ వాత్సల్ తోప్పో కు వినతి పత్రం ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆఫీస్ ఎదుట గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని దోచుకున్న వ్యాపారికి అధికారులు ఎందుకు భయపడుతున్నారని? మీకు ఉద్యోగాలు ఇచ్చింది వ్యాపారి కాదు ప్రభుత్వం ఇచ్చిందని, అలాంటప్పుడు ప్రభుత్వానికి పనిచేయాలి తప్ప వ్యాపారుల తరఫున పనిచేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు. పేదవాడు జానెడు జాగపై గుడిసెలు వేసుకుంటే జెసిబి లతో, బుల్డోజర్లతో కూల్చడానికి చేతులు వస్తాయి కానీ, బడా కబ్జాదారులు కబ్జా చేస్తే జెసిబి లు బుల్డోజర్లు కిరాయికి దొరకడం లేదా అని ప్రశ్నించారు, ఒకవేళ కిరాయికి దొరకకపోతే మేమే మా సొంత డబ్బులతో పంపిస్తామని అధికారులకు తెలియజేశారు. దయచేసి అధికారులు మా యొక్క సహనాన్ని పరీక్షించవద్దని, మా సహనం నశిస్తే భారతదేశ మీడియానే మానుకోట వైపు చూసేటట్టు భగత్ సింగ్ విసిరిన పొగ బాంబును ఆదర్శంగా తీసుకొని మానుకోటలో అలజడి సృష్టించడానికి మానవ బాంబులు లాగా తయారవుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు కచ్చితంగా అధికారులే బాధ్యత వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, జిల్లా నేతలు రమేష్ నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నేతలు గుగులోతు సూర్య ప్రకాష్,అజ్మీరా వీరన్న నాయక్, శంకర్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శివశంకర్ కుటుంబానికి అండగా ఉంటాం

**-మెపా రాష్ట్ర కమిటీ నాయకుల హామీ**

**-శివ శంకర్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం**



**గణపురం,మార్చి 17 తరంగాలు:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గణపురం మండల కేంద్రానికి చెందిన శివశంకర్ ముదిరాజ్ కుటుంబానికి అండగా ఉంటామని మెఫా రాష్ట్ర నాయకులు సోమవారం హామీ ఇచ్చారు. కొన్ని నెలలుగా హైదరాబాద్ లోని ఎంఎన్ జె ప్రభుత్వ హాస్పిటల్ లో క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ శివ శంకర్ మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్ ఆధ్వర్యంలో శివశంకర్ నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీసా రమేష్ ముదిరాజ్,ట్రెజరర్ మధుసూదన్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్,మెపా ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జోడు ప్రదీప్ ముదిరాజ్, పెండ్యాలసలేంద్రం, రవీందర్,సాంబయ్య, శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# బిజెపి కార్యాలయంలో
# ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్





**గణపురం,మార్చి 17 తరంగాలు:** ఈరోజు భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ అసెంబ్లీ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏడు నుతుల నిషిధర్ రెడ్డి.ఈ సమావేశంలో కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఒకే దేశం, ఒక ఎన్నిక" అనే భావన భారతదేశంలో చాలా కాలంగా ఉన్న ప్రతిపాదన అని అలాగే లోక్‌సభ ,రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం ఎన్డీయే సర్కారు లక్ష్యంగా పెట్టుకుందని,దాని వలన ఎన్నికల సామర్థ్యం అవసరాన్ని పరిష్కరించడానికి, తరచుగా జరిగే ఎన్నికల వల్ల కలిగేఆర్థిక, పరిపాలనా భారాన్ని తగ్గించడానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని, ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా, ప్రభుత్వం ఎప్పటికీ జరిగే ఎన్నికలకు సిద్ధం కాకుండా అభివృద్ధి కార్యక్రమల అమలుపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుదని, ఎన్నికల సమయంలో సాధారణ పరిపాలనా కార్యకలాపాలకు అంతరాయం ఉండదని వివరించారు.అలాగే ఏకకాలంలో ఎన్నికలు సిబ్బంది , వనరులను తరచుగా మోహరించాల్సిన అవసరం తగ్గుతుందని,ప్రభుత్వ అధికారులు వారి పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని,ఈ వ్యవస్థ పార్టీలలో రాజకీయ అవకాశాలు , బాధ్యతలను మరింత సమానంగా కేటాయించడానికి వీలు కలుగుతుందని,దీని వలన విస్తృత శ్రేణి నాయకులు ఉద్భవించడానికి వీలు కల్పిస్తుందని తెలియజేశారు .చివరగా మాట్లాడుతూ"ఒక దేశం, ఒక ఎన్నిక" అనే భావన భారతదేశ ఎన్నికల ప్రక్రియను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలసాని తిరుపతిరావు BJYM జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్ రాష్ట్ర నాయకులు బట్టు రవి జిల్లా నాయకులు దొంగల రాజేందర్, కంబాల రాజన్న కొమరన్న ,మునేందర్, తాటికంటి అనిల్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి, గీస సంపత్ ,రాజేందర్ రెడ్డి , రూరల్ కన్వీనర్ విప్లవ రెడ్డి, బండి శ్రీనివాస్, నరహరిశెట్టి రామకృష్ణ, వంశీ ,మధు ,రాకేష్ రెడ్డి, మల్లారెడ్డి ,విష్ణు, మాచనవేణి రవీందర్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు

# ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కేసిఆరే....

**-అవినీతి అక్రమాలకు అడ్డాగా కాంగ్రెస్ పాలన**
**-తిన్నంటి వాసాలు లెక్క పెట్టే వ్యక్తి కడియం శ్రీహరి**
**-కడియం శ్రీహరికి ఉపఎన్నిక భయం పట్టుకుంది**
**-మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్ విమర్శ**



**నర్సంపేట మార్చి 17 తరంగాలు :** తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన కేసీఆర్ ముమ్మాటికి తెలంగాణ జాతిపిత అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య దాస్యం వినయ్ భాస్కర్ లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు పక్కదారి పట్టించేందుకు కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ అసభ్యకరమైన మాటలు మాట్లాడుతున్నాడని బి ఆర్ ఎస్ శ్రేణులకు ఓపిక నశించిందని ఇక నుండి రేవంత్ రెడ్డి తీరులోనే సమాధానం ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణ సాధకుడు తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచిన కెసిఆర్ ను ఉద్దేశించి మార్చురి అంటూ మాట్లాడిన రేవంత్ రెడ్డికి రానున్న రోజుల్లో రాజకీయ మార్చురీ తప్పదని అన్నారు. స్టేషన్ ఘనపూర్ లో ఆదివారం ప్రజల డబ్బుతో అధికారికంగా నిర్వహించిన వేదికపై రాజకీయాలు మాట్లాడారని అది రేవంత్ రెడ్డి అయ్య సొమ్ము కాదు కడియం శ్రీహరి సొత్తు కాదని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సొమ్ము అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి గురించి విమర్శించేందుకు ఆ వేదికను ఉపయోగించుకున్నారు కదా దాంతో ప్రజలకు ఏమి ఒరిగిందని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి గాడ్సే వారసుడని విధ్వంసానికి సూచిక అని చిల్లర మాటలు వక్రబుద్ధి కలిగిన విధ్వంసకారుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ పై నోరు పారేసుకుంటే ప్రజలు తిరగబడతారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి భాషతో తెలంగాణ రాజకీయాల్లో ఏ మార్పు తీసుకొస్తున్నాడని ప్రజలకు ఏం చెప్పాలని అనుకుంటున్నాడో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ కు ద్రోహం చేసిన కడియం శ్రీహరి కోసం రేవంత్ రెడ్డి పోయిండు అంటే రేవంత్ రెడ్డి ఎటువంటి వాడో ఎవరికీ కొమ్ముకాస్తున్నాడో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ నాయకుల మధ్య సఖ్యత లేదని విభేదాలు అంతరాలు ఒక వేదికపై ఉండలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో అవినీతి జరిగిందని చెబుతున్న కడియం శ్రీహరి నాడు అధికారంలో ఉన్న కడియం శ్రీహరికి ఎంత వాటా వచ్చిందో చెప్పాలన్నారు. ప్రజా జీవితంలో ఉండి చిల్లర మాటలు మాట్లాడటం ఎంతవరకు సబబు తెలపాలన్నారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ లో నిర్బంధంలో సభ నిర్వహించారని నియోజకవర్గంకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని అన్నారు. కడియం శ్రీహరి ప్రజలను మభ్యపెట్టే మాటలు మాట్లాడుతున్నాడని ఉప ఎన్నికలు వస్తే ఘోర ఓటమి కడియం శ్రీహరికి తప్పదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైకోలాగా చిల్లర మాటలు చిత్తశుద్ధి లేని మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు వంద ఎలుకలను తిన్న పిల్లి లాగా కడియం శ్రీహరి నిన్నటి సభలో ఏమీ తెలియనట్టు నిలుచున్నాడని కడియం శ్రీహరి విలువల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నా చేయితో చేతి గుర్తుకు ఓటు వేయలేదని అన్నావు కదా మరి ఇప్పుడు ఆ విలువలు ఎటుపోయాయని ప్రశ్నించారు. ఉప ఎన్నికలు రాబోతున్నాయని నీ అహంకారాన్ని అణిచివేసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. చిల్లర మాటలు మాని అభివృద్ధి గురించి ఆలోచించాలని విభజన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఎయిర్ పోర్ట్ గిరిజన విశ్వవిద్యాలయం గురించి కొట్లాడింది కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ లో ఆదివారం నిర్వహించిన సభ కళ విహీనంగా నిర్బంధాల మధ్య సాగిందని ముఖ్యమంత్రి సభ అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు. కేవలం అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆ అప్పుల్లో కొంత ఢిల్లీకి కప్పం కట్టేందుకే వెచ్చిస్తున్న సంగతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు. అభివృద్ధికి అంబాసిడర్ కేసీఆర్ అయితే బూతులకు తిట్లకు రేవంత్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని అన్నారు. భారతదేశానికే ఆదర్శవంతమైన పథకాలను ప్రవేశపెట్టిన వ్యక్తి కెసిఆర్ అని ప్రాజెక్టులు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేసిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని అన్నారు తిన్నింటి వాసాలు లెక్కబెట్టే వ్యక్తి కడియం శ్రీహరి అని విమర్శించారు. కడియం శ్రీహరికి జీవగంజి పోసి అన్ని పదవులు బీఆర్ఎస్ పార్టీ పెట్టిన బిక్ష అని అన్నారు. కడియం శ్రీహరి మాటలు సత్య దూరంగా ఉన్నాయని గురువింద గింజ తన నలుపు తనకు తెలియదు అన్నట్లుగా కడియం మాట్లాడారని అవినీతి రారాజు తిమింగలం కడియం శ్రీహరి అవినీతి గురించి మాట్లడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. నీకున్న భవంతులు ఎలా వచ్చాయో భూములు జాగలు విదేశాల్లో పెట్టుబడులు ఎక్కడివని ప్రశ్నించారు.. కళ్ళున్న కబోది లాగా కడియం శ్రీహరి మాట్లాడుతున్నాడని పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం సస్యశ్యామలమైందని అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో 9 రిజర్వాయర్లు ఉన్నాయని ఒక లక్ష 40,000 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చి నియోజకవర్గాన్ని కెసిఆర్ సస్యశ్యామలంగా మార్చారని కానీ కాంగ్రెస్ పాలన ఏర్పడ్డ 15 నెలల్లోనే పంటలు ఎందుకు ఎండిపోతున్నాయని ప్రశ్నించారు. ఘనపూర్ నియోజకవర్గాన్ని ఎడారిలా మార్చింది కడియం శ్రీహరి కాదా అని ప్రశ్నించారు. నీతి గురించి మాట్లాడే కడియం అవినీతి చక్రవర్తి అవినీతి తిమింగలం అని విమర్శించారు. మాదిగ ఆత్మగౌరవాన్ని నా గౌరవాన్ని డప్పు కళాకారులను కించపరిచేలా కడియం శ్రీహరి మాట్లాడారని తెలంగాణ ఉద్యమంలో ధూంధాం కార్యక్రమానికి ఎంత ప్రాముఖ్యత ఉందో అందరికీ తెలుసన్నారు. చిన్న స్థాయి నుంచి ఉపముఖ్యమంత్రి పదవి వరకు కేవలం కష్టార్జితంతో వచ్చానని నేను కిందిస్థాయి నుంచే వచ్చాను నువ్వు వ్యక్తిగతంగా మాట్లాడితే నేను వ్యక్తిగతంగా అంతకంటే ఎక్కువగా మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఒకప్పుడు కడియం శ్రీహరిని కులం గురించి మాట్లాడుతూ శీల పరీక్ష చేయించుకోవాలని అన్నాడని అదే రేవంత్ పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని అన్నాడని రేవంత్ సర్కార్ ఆరు నెలల్లో కూలిపోతుందని అన్న విషయం ప్రజలందరికీ తెలుసని రాజకీయాల్లో దిగజారుడుతనానికి వారిద్దరూ నిదర్శనమని రాజయ్య అన్నారు. రేవంత్ రెడ్డి కడియం శ్రీహరిది అభ్యంతర అసహజ కలయిక అని అన్నారు. కడియం శ్రీహరిని ఓడించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. పార్టీ మారిన నేతలు అందరూ సైలెంట్ గా ఉంటే కడియం శ్రీహరి మాత్రం ఎక్కువగా మాట్లాడుతున్నాడని కడియం శ్రీహరికి ప్రజలు కర్రు దాల్చి వాత పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తాటికొండ రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల పార్టీ బాధ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 19న వరంగల్
# ప్రజల ఆత్మ గౌరవ పోరాటంమహాధర్నా

**రండి...కదలిరండి...కలిసి పోరాడుదాం**

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




**వరంగల్ ప్రతినిధి,17మార్చి, తరంగాలు:** ఈనెల 19న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తెలిపారు. పాలకులు మారిన,పరిస్థితులు మారని ఎంజీఎం హాస్పిటల్ పరిస్థితిలపై భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాటం మహాధర్నా కార్యక్రమం మార్చి 19న బుధవారం నిర్వహించబోయే సభ స్థలాన్ని బీజేపీ నాయకులతో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ సోమవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్ షా,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకుల రఘునారెడ్డి,మాచర్ల దీన్ దయాల్,జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్,జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్,ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, కార్యాలయ సెక్రటరీ పెద్ది నవీన్,శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ,డివిజన్ అధ్యక్షులు జెట్లింగ్ శివప్రసాద్,తోట సురేష్,బీజేపీ నాయకులు కందుకూరి శ్రీనివాస్,విట్టల్ బోర,తదితరులు పాల్గొన్నారు.

# తొలి జెండా యాదిలో.
# నాటి గుర్తులు పదిలం

**-25 ఏళ్ల క్రితం పోటీ చేసిన బ్యానర్ ను భద్రంగా దాసిన పెద్ది**
**-గులాబీ జెండా రజితోత్సవం సందర్భంగా నాటి బ్యానర్ ఆవిష్కరించిన కేసీఆర్**
**పెద్దిని అభినందించిన కేసీఆర్**



**నర్సంపేట మార్చి 17 తరంగాలు:** తొలి జెండా యాదిలో టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసిఆర్ తో సహా అందరికీ 25 ఏళ్ల నాటి ఉద్యమ గుర్తులను మరోసారి నెమరు వేసుకునేలా చేశారు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. వివరాల్లోకి వెళితే బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పడి 25 వసంతాలు పూర్తిచేసుకుని రజితోత్సవ సంబరాలు నిర్వహించేందుకు టిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్న వేళ పార్టీ ఆవిర్భవించి రెండు నెలలకే వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లబెల్లి జడ్పిటిసి గా రైతు నాగలి గుర్తుపై పోటీ చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి గుడ్డపై బ్రష్ తో రాసిన నాటి ఎన్నికల ప్రచార బ్యానర్ ను సోమవారం పార్టీ అధినేత కేసిఆర్ తో కలిసి ఆవిష్కరించారు. 25 సంవత్సరాల క్రితం నాటి గులాబీ ప్రచార బ్యానర్ ను పార్టీపై అభిమానంతో భద్రపరిచిన పెద్ది సుదర్శన్ రెడ్డిని కెసిఆర్ అభినందించారు. నాటి పార్లమెంటరీ పంథా ఉద్యమ స్ఫూర్తిని గులాబీ గుడ్డ బ్యానర్ రగిలించిందని నాటి తొలి రోజులను పెద్ది సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. టి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం 27 ఏప్రిల్ 2001లో జరిగింది. ఆవిర్భవించిన రెండు నెలల్లోనే ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. తెలంగాణ సాధనే లక్ష్యంగా ఉద్యమసారథి కేసీఆర్ దార్శనికతతో స్థాపించిన టిఆర్ఎస్ పార్టీ జనం తీర్పు కోసం అధినేత నిర్ణయంతో ఎన్నికల్లో పాల్గొంది కేసీఆర్ నిర్ణయం మేరకు 2001 జూలై మూడవ తేదీన జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిలిపింది ఆ రోజుల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ సమాజం టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టింది ఆ ఎన్నికల్లో 82 మంది టిఆర్ఎస్ తరపున జెడ్పీటిసిలుగా గెలుపొందారు. నల్లవెల్లి స్థానం నుండి జడ్పిటిసిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతు నాగలి గుర్తుపై పోటీ చేసి విజయకేతనం ఎగురవేశారు. నాటి ప్రచార బ్యానర్ను భద్రపరిచి ఉద్యమ సందర్భాన్ని మరోసారి స్మరించుకునేలా చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి బృందాన్ని అధినేత కేసిఆర్ అభినందించి రజితోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తాటికొండ రాజయ్య ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గండ్ర వెంకటరమణారెడ్డి పార్టీ సీనియర్ నేత గ్యాదరి బాలమల్లు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# దళిత,కార్మికుల హక్కుల సాధనకు శ్రమించిన గొప్ప నాయకుడు బంగారు లక్ష్మణ్

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**





**వరంగల్ ప్రతినిధి,17మార్చి, తరంగాలు:**
దళిత,కార్మికుల హక్కుల సాధనకు శ్రమించిన గొప్ప నాయకుడు దివంగత నేత బంగారు లక్ష్మణ్ అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. సోమవారం దళిత హక్కుల ఉద్యమ నేత,కార్మిక నాయకుడు,భారతీయ జనతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు దివంగత బంగారు లక్ష్మణ్ 86వ జయంతి కార్యక్రమాన్ని వరంగల్ కాశిబుగ్గలోని ఓ అనాధ ఆశ్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలెపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో నిర్వహించగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి,కేక్ కోసి పిల్లలకు తినిపించారు.అనంతరం ఆశ్రమానికి నిత్యవసర వస్తువులను బీజేపీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

# ప్రధాన రహదారికి ఆర్ అండ్ బి ద్వారా నే రోడ్డు వెయ్యాలి

**-ఇరుకు రోడ్లతో సతమతమవుతున్న మండల ప్రజలు.**
**-రోడ్డు కోసం స్వచ్ఛందంగా స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ప్రజలు.**
**-రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయం.**
**-బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు... గుగులోతు లక్ష్మణ్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)**
మండల కేంద్రంలో ప్రధాన రహదారిని ఆర్ అండ్ బి ద్వారానే రోడ్డు వేయాలి బిజెపి పార్టీ కౌన్సిల్ సభ్యులు గూగులోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు.చిన్నగూడూరు మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గూగుతోత్ లక్ష్మణ్ నాయక్ చిన్న గూడూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఆర్ అండ్ బి 18 ఫీట్లు వెడల్పుతో రోడ్డు వెయ్యాలి. దాశరధి సెంటర్ నుండి ఎస్సీ కాలనీ వరకు ఈ రోడ్డు మండల ప్రజలు చిరకాల కోరిక . ఈ రోడ్డు ఇప్పుడున్న ఎన్ఆర్ జి సి నిధులతో సిసి రోడ్డు పోయడం ఇన్ని రోజులు ఎదురుచూసింది దీని కోసమేనా కరెక్ట్ కాదు, ఇరుకు రోడ్లతో సతమతం అవుతున్న మండల ప్రజలు, గ్రామాలకు పెద్ద వెహికల్స్ వస్తే ఇబ్బందికి గురవుతున్నారు, గ్రామం ఉన్నప్పుడు ఏవిధంగా రోడ్లు ఉన్నాయి. ఇప్పుడు మండలం అయినప్పుడు కూడా అయ్యే రోడ్లు వేయడం ఇది విడ్డూరం. ఎవరి స్వలాభం కోసం ఈ రోడ్లులు. మండల ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుకు స్థలాలు ఇస్తామన్నా కూడా వాళ్ళ మాటలు పట్టించుకోకుండా ఇరుకు రోడ్లోని వేస్తాం. అధికారం మాదే మేము ఏమి చేసిన అదే నడుస్తాదని అంగ బలం ఉందని చేస్తే స్థానిక ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

# ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్‌ని పరామర్శించిన

**-ఎంపీ రవిచంద్ర**



**న్యూఢిల్లీ,17మార్చి,తరంగాలు:**
ఇటీవలే అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత కోలుకుని పార్లమెంట్ కు హాజరైన ఉపరాష్ట్రపతి,రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత,రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు.పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ చైర్మన్ ఛాంబర్ లో ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు.ప్రజలు, దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం పట్ల ఎంపీ రవిచంద్ర ఆనందం వ్యక్తం చేశారు.మరింత కాలం ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఉపరాష్ట్రపతిని కలిసి పరామర్శించిన వారిలో తెలంగాణకు చెందిన భాజపా ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ కూడా ఉన్నారు.

# నూతన బోరింగ్ పంప్ ను ప్రారంభించిన

**-చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్**
**-చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపిన కాల్ నాయక్ తండ గ్రామస్తులు**





**చెన్నారావుపేట, మార్చి 17, (తరంగాలు):**
నూతన బోరింగ్ పంప్ ను చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్ ప్రారంభించారు.చెన్నారావుపేట మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో నీటి కొరత ఉండడంతో కొంతమంది వ్యక్తులు ఎంజిల్ హిస్ కు సమాచారం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు స్పందించి వారి ఆధ్వర్యంలో చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు బత్తిని అశోక్ గౌడ్ చేతుల మీదుగా నూతన బోరింగ్ పంప్ వేయించి ప్రారంభించారు.అనంతరం కాల్ నాయక్ తండా గ్రామస్తులు మాట్లాడుతూ బత్తిని అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేర్గు కుమారస్వామి,దొమ్మటి కార్తీక్, గుల్లపల్లి రమేష్, గుల్లపల్లి కుమార్ స్వామి,కొయ్యడి రాకేష్,కాల్ నాయక్ తండా గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్ సందర్శించిన





**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోకుల రాణా ప్రతాప్ రెడ్డి**

**చెన్నారావుపేట,మార్చి 17, (తరంగాలు):**
చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోకుల రాణా ప్రతాప్ రెడ్డి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది అన్నారు. ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఈ కోటి రూపాయలను ఐదు సంవత్సరాలలో ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్తుంది. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తుందన్నారు. సైన్స్, మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేస్తుందని ,విద్యార్థుల క్రమశిక్షణ కోసం యన్ .సి. సి. ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుందన్నారు. రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది.డిజిటల్ క్లాసుల రూమ్ లు, లాబరేటరీలు ఏర్పాటు చేస్తుందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భావి భారతంలో ఉత్తమ పౌరులుగా, పారిశ్రామికవేత్తలుగా, వాణిద్యవేత్తలుగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ పిలుపునిస్తుందని అన్నారు.మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.ఈ పథకానికి మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, నర్సంపేట భారతీయ జనతా పార్టీ కి ధన్యవాదాలు తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని నర్సంపేట భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య , జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్ మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ , కాటి హరీష్ , మామిడాల రమేష్, హరికృష్ణ,గణేష్, శ్రీనాథ్, నరేష్, సంతోష్, నరేష్,భవాని శంకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైల్వే సమస్యలపై రాజ్యసభలో ప్రసంగించిన ఎంపీ రవిచంద్ర

**ఢిల్లీ,17మార్చి,తరంగాలు:**
రైల్వేలో నెలకొన్న సమస్యలపై రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం ప్రసంగించారు. రఘుపతి రాఘవ రాజారాం,పతిత పావన సీతా రాం,సుందర విగ్రహ మేఘశ్యాం,గంగా తులసీ సాలగ్రాం,భద్రగిరీశ్వర సీతారాం,భక్త జనప్రియ సీతారాం,జానకి రమణా సీతారాం,జయ జయ రాఘవ రాజారాం అంటూ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో సోమవారం మధ్యాహ్నం బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొని ప్రసంగించారు.అధ్యక్ష మహోదయ్ దక్షిణ గంగగా పిలువబడుతున్న గోదావరి నది ఒడ్డున కొలువైన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం దక్షిణ అయోధ్యగా పేరొందినది.ఈ ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం మరింత అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం, రైల్వే లైన్ ఏర్పాటు చేయకపోవడాన్ని మీ దృష్టికి తెస్తున్న.ఈ పవిత్ర ఆలయం కేవలం ప్రార్థనా స్థలం మాత్రమే కాదు,మన సాంస్కృతిక,ఆధ్యాత్మిక వారసత్వానికి చిహ్నం.ఈ ఆలయ ప్రాశస్త్యాన్ని మరింత గొప్పగా చాటి చెబుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కొత్తగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఏర్పాటు చేసిన విషయాన్ని తమరికి గుర్తు చేస్తున్న.ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని సందర్శిస్తారు,ముఖ్యంగా శ్రీరామ నవమి సమయంలో భద్రాచలం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిందిగా,సముచితమైన రీతిలో నిధులు కేటాయించడం మరింత గొప్పగా అభివృద్ధి చేయాల్సిందిగా సవినయంగా మనవి చేస్తున్న అధ్యక్షా అని మాట్లాడారు.

**-రోడ్ ఓవర్ బ్రిడ్జిలు,రోడ్ అండర్ బ్రిడ్జిలు**
భూసేకరణ సమస్యలు,యుటిలిటీలను మార్చకపోవడం ,రాష్ట్ర ప్రభుత్వాలతో ఖర్చు-భాగస్వామ్య ఒప్పందాలు లేకపోవడం వల్ల అనేక ఆర్ఓబిలు,ఆర్యుబీలు ఆలస్యమవుతున్నాయి అధ్యక్ష ఉత్తర,దక్షిణాది రాష్ట్రాలకు మధ్య ప్రవేశ ద్వారంగా ఉన్న ఖాజీపేట



రైల్వే కూడలిని డివిజన్ గా ప్రకటించి,దాని సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోవలసిందిగా ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్న.దక్షిణ మధ్య రైల్వేకు సింహభాగం తెలంగాణ నుంచే సుమారు 48 శాతం ఆదాయం సమకూరుతున్నది.దీన్ని దృష్టికి పెట్టుకుని మా రాష్ట్రంలోని రైల్వే స్టేషన్స్ లో ప్రయాణీకుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్న. సిద్ధిపేట-గొర్రాలగొడ్డి మార్గంలో చిన్న కోడూరు మండల కేంద్రంలో స్టేషన్,ప్లాట్ ఫారంలను ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తుండడాన్ని మీ ద్వారా రైల్వే మంత్రిత్వ శాఖను కోరుతున్న. హైదరాబాద్ బొల్లారం యార్డ్ వద్ద లెవల్ క్రాసింగ్ 250 తెలంగాణ ప్రభుత్వం ఖర్చులను పంచుకోవడానికి ఇష్టపడకపోవడంతో ఆలస్యమవుతున్నది. లెవల్ క్రాసింగ్ 247 (మేడ్చల్-మల్కాజ్ గిరి)రాష్ట్ర ప్రభుత్వం భూమిని సేకరించకపోవడం వల్ల పెండింగ్‌లో పడింది.బీపీ-8 నేరెడ్ మెట్ రోడ్ అండర్ బ్రిడ్జి రాష్ట్ర ప్రభుత్వం అప్రోచ్ రోడ్ల కోసం పార్ట్ ఎస్టిమేట్ సమర్పించకపోవడంతో ఆలస్యమైంది ఖమ్మం స్టేషన్‌లో తీవ్రమైన రద్దీ కారణంగా మూడవ ప్లాట్ ఫారంను ఏర్పాటు చేస్తున్నందున లెవెల్ క్రాసింగ్ ను తొలగించడం వల్ల ప్రజలకు తలెత్తున్న ఇబ్బందులను తొలగించడానికి అండర్ బ్రిడ్జిని నిర్మించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్న అధ్యక్ష మహోత్సవానికి అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మేడ్చల్, మల్కాజ్ గిరి స్టేషన్ల పునరాభివృద్ధి నెమ్మదిగా సాగుతోంది. కరోనా మహమ్మారి సమయంలో రద్దయిన అనేక రైళ్లు ఇప్పటికీ పునరుద్ధరించబడలేదు. కాజీపేట-విజయవాడ, మణుగూరు-కాజీపేట ప్యాసింజర్. కొల్హాపూర్- మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి నడిపించాలని విజ్ఞప్తి చేస్తున్న. సిర్పూర్ కాగజ్ నగర్ నుండి హైదరాబాద్‌కు కొత్తగా రైలును ప్రారంభించాలని,కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నిజామాబాద్ వరకు పొడిగించాలని,మంచిర్యాల నుండి తిరుపతికి కొత్తగా రైలును ప్రారంభించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు అందుతున్నాయి అధ్యక్ష అలాగే, మహబూబాబాద్, డోర్నకల్,మందమర్రి, బీబీనగర్ శంకర్ పల్లి స్టేషన్స్ లలో రైళ్లను ఆపాలని ప్రయాణీకుల నుంచి డిమాండ్ ఉంది.అనేక స్టేషన్లలో ప్రయాణీకులకు సరిపోను మరుగుదొడ్లు, తాగునీరు విశ్రాంతి గదులు లేని విషయాన్ని తమరి దృష్టికి తెస్తున్న.ఉదాహరణకు జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని భద్రాచలం రోడ్,ఖమ్మం, వరంగల్ స్టేషన్లలో విశ్రాంతి గదులు,తాగునీరు, మరుగుదొడ్లు,వేచి ఉండే ప్రదేశాల పునరుద్ధరణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి.ఈ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలని కోరుతున్న చైర్మన్ సార్.ఆయుష్మాన్ భారత్ యోజన కింద పేర్లు నమోదుచేసుకున్నప్పటికీ, సెంట్రల్ హాస్పిటల్ లాలాగూడ,విజయవాడ ఆసుపత్రులు ఈ పథకం కింద అవసరమైన వారికి మెరుగైన వైద్య సేవలందించే విధంగా రైల్వే బోర్డుకు తగు ఆదేశాలివ్వాలని మీ ద్వారా కోరుతున్న.రాష్ట్ర ప్రభుత్వాలతో మెరుగైన సమన్వయం ద్వారా మీ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరించాల్సిందిగా ప్రభుత్వానికి ,రైల్వే మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేస్తున్న అని మాట్లాడారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# 2024-2025,రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలి





-జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు

-జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం

-అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)**

2024-2025, రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలనీ ,జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో అన్నారు,సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల సన్నాహక సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ రానున్న మాసం నుండి ప్రారంభం కానున్న రబి ధాన్యం కొనుగోళ్ల కు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, వేసవి నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు, కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు, ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలు సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,సివిల్ సప్లై, రెవెన్యూ, సహకార శాఖ, ఐకెపి, పోలీస్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ శాఖ వ్యవసాయ, రవాణా శాఖ, లు సమన్వయంతో కలిసి పనిచేసే జిల్లా లక్ష్యం ప్రకారం చేరాలన్నారు, రైతులకు ధాన్యంకు సంబంధించి డబ్బులు వెంటవెంటనే జమ అయ్యే విధంగా వారి వివరాలు స్వీకరించాలన్నారు, జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డి ఎం కృష్ణవేణి, డి హెచ్ ఓ, మారియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్, మెప్మా పిడి విజయ, ఎల్ డి ఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు లేదు

-బిఆర్ఎస్,బీజేపీ లకు ముస్లిం మైనారిటీలంటే గౌరవం లేదు

-అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు చర్చపై మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి,17మార్చి,తరంగాలు:**

పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలకు లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన పొట్టి శ్రీరాములు చర్చ పై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారు.పొట్టి శ్రీరాములు చర్చ మీద మా అందరికీ ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు చాలా గౌరవం ఉందని ఉందన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డ కొత్త లోనే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించారని అన్నారు.అంతేకాక ఇండియన్ పీనల్ కోర్టును భారతీయ న్యాయ సంస్థ అని ముందుకు తీసుకొచ్చిన దుర్భర ఘనత బీజేపీ పార్టీది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని అగౌరవ పరిచే విధంగా ఏనాడు ప్రవర్తించలేదన్నారు.కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ టీం అని బీజేపీ పార్టీ ఇండియా టీం అని మాట్లాడుతున్నారు.బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల తీరును ప్రజలందరూ గమనిస్తున్నారన్నారని తెలిపారు. ముస్లింలు అంటే గౌరవం లేకుండా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మాట్లాడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రజలకు ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముందుకు వెళుతుందని తెలిపారు. పార్లమెంట్ లో మొన్న అంబేద్కర్ ను అవమానిస్తూ నేడు అసెంబ్లీలో దళిత స్పీకర్ ను అవమానిస్తే దానిపైన ఎవరు స్పందించలేదు అన్నారు.పొట్టి శ్రీరాములు అంటే బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల కంటే మా కాంగ్రెస్ ప్రభుత్వానికే చాలా ఎక్కువ ప్రేమ ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలను,మతాలను బేధాభిప్రాయాలు లేకుండా ఒక మంచి ధోరణితో ముందుకు సాగుతుంటే బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక మా కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద పై బురద జలుతున్నారన్నారు.

# విద్యపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి




-బిజెపి జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట మార్చి 17 తరంగాలు:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విద్య పై ప్రత్యేక దృష్టి సారించి అధిక మొత్తంలో నిధులు విడుదల చేస్తుందని వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైసింగ్ ఇండియా ద్వారా ఎంపికైన అమీనాబాద్ మోడల్ స్కూల్ ను సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ తో పాటు అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో కోటి రూపాయలు మౌలిక వసతులు విద్యార్థుల మేధోసంపత్తి పెంపుకు విద్యార్థుల విహారయాత్రకు సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటుకు విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్సీసీని ఏర్పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుందని రుచికరమైన పౌష్టికరమైన భోజనం అందిస్తుందని డిజిటల్ క్లాస్ రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు వంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామిక వేత్తలుగా వాణిజ్య వేత్తలుగా యువతను ప్రేరేపించే విధంగా నిలవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ థిక్కరింగ్ ల్యాబ్ ల కోసం 10 లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ లో ఎంపికైన పాఠశాలలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్లుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరొప్పుల శేఖర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రంజిత్ సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు సీనియర్ నాయకులు విజయ్ నవీన్ రెడ్డి బానోతు రాజేందర్ మండల నాయకులు కీసరి సాంబరాజు లక్ష్మీనారాయణ కాటి హరీష్ మామిడాల రమేష్ హరికృష్ణ గణేష్ శ్రీనాథ్ నరేష్ సంతోష్ భవాని శంకర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పుగల్లు గ్రామంలో హైనాలు సంచారం

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 17,(తరంగాలు):**

మండలం లోని ఉప్పుగల్లు గ్రామం లో నాయిని నరేష్ మాజీ ఉపసర్పంచ్ బావి సమీపంలో హైనా (కోన్ డ్రెస్) తిరుగుతుందని అటవీశాఖ అధికారులు గ్రామ ప్రజలకు సమాచారం తెలియజేసినారు.. బావిపొలం సమీపంలో ఉన్న రైతులు వారి యొక్క పశువులను గాని రాత్రిపూట అక్కడ తిరిగినచో అది దాడి చేసే ప్రమాదం ఉందని అటవీశాఖ అధికారులు చెప్పారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు 40 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలుకు ఒప్పందం

-సింగరేణి సంస్థ, పిఎన్ బి బ్యాంక్ మధ్య కుదిరిన చర్చలు



**గణపురం మార్చి 17,తరంగాలు:**

సింగరేణి సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం సంభవిస్తే 40 లక్షల ప్రమాద బీమా అందించేందుకు సింగరేణి సంస్థ పిఎన్బి పంజాబ్ నేషనల్ బ్యాంక్ తో ఒప్పందం కుదుర్చుకుంది . సోమవారం మండలంలోని సింగరేణి ఓసి త్రీ లో సింగరేణి అధికారులకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్యాంక్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంజాబ్ బ్యాంక్ సర్కిల్ హెడ్ సుజిత్ , భూపాలపల్లి పీఎన్బీ మేనేజర్ ప్రమోద్ , ఓసీ-3 ప్రాజెక్ట్కు చెందిన కాంట్రాక్టర్లు హాజరయ్యారు.ఈ సమావేశంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం రూ. 40 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయగా ఈ పథకం ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులకు విధి నిర్వహణ సమయంలో అనుకోని ప్రమాదాలు సంభవించిన సందర్భంలో ఈ బీమా ద్వారా ఆర్థిక సాయం అందుతుందన్నారు.పీఎన్బీ అధికారులు ఈ పథకం గురించి వివరణాత్మకంగా వివరించి, కాంట్రాక్టర్లకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రమాద బీమా క్లెయిమ్ ప్రక్రియ, పాలసీ ప్రయోజనాలు, నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగరేణి మేనేజ్మెంట్ తరఫున మేనేజర్ శ్రీ భాను ప్రసాద్ , వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ సాయికృష్ణ , డిప్యూటీ పర్సనల్ మేనేజర్ క్రాంతికుమార్ , సమావేశంలో పాల్గొని పీఎన్బీ అధికారులతో సమన్వయం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని అమలు చేస్తున్న ఈ ప్రమాద బీమా పథకం ద్వారా ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత ఉంటుందని తెలిపారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ ప్రతినిధి,17 మార్చి, తరంగాలు:**

ప్రజావాణి లో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి -6, విద్య శాఖ - 4ధరఖాస్తులు,వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర రావు మరణం బాధాకరం

**మాజీ ఎంపీటీసీ సోమేశ్వర రావుకు నివాళులు అర్పించిన ఈగ మల్లేశం**





**ఐనవోలు,17మార్చి,తరంగాలు:** మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు మరణించడం ఎంతో బాధాకరమని ఆయన మరణం ఆ కుటుంబానికి తీరని లోటని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు ఆదివారం అర్ధరాత్రి మరణించగా విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం సోమవారం పంతినిలోని సోమేశ్వర రావు నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి మనో ధైర్యం కల్పించారు. ఆయన వెంట వర్ధన్నపేట మాజీ సర్పంచ్ అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి,మల్లిఖార్జున స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సిలువేరు కుమారస్వామి,ఇల్లంద గ్రామ మాజీ సర్పంచ్ తూల్ల కుమారస్వామి,నీటి తీరువా సంఘం మాజీ అధ్యక్షులు కరిమిళ్ళ సంపత్ రావు,సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గణేష్, సీనియర్ నాయకుడు తుమ్మల యాకయ్య, సాంబయ్య,శ్రీనివాస్,నాయకులు,తదితరులు ఉన్నారు.

# రవీందర్ మృతి కలచివేసింది

**నివాళులు అర్పించిన వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా**

**అప్పుల బాధతో కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఆత్మహత్య**





**రఘునాథపల్లి,17మార్చి,తరంగాలు:** కంచనపల్లి పిఏసిఎస్ చైర్మన్ రవీందర్ మృతి తనను ఎంతగానో కలచివేసిందని వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా విచారం వ్యక్తం చేశారు. రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ చీమలపాటి రవీందర్ (54) అప్పుల బాధతో రెండురోజుల క్రితం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మెరుగైన చికిత నిమిత్తం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా మృతుడి స్వగ్రామం రఘునాథపల్లిలోని స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి భౌతికకాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.పరామర్శించిన వారిలో జనగామ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మారజోడు రాంబాబు,అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, తదితరులు ఉన్నారు.

# దశదిన కర్మ లో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట మార్చి 17 తరంగాలు :** చెన్నారావుపేట మండలం కట్టయ్య పల్లె గ్రామానికి చెందిన కూతురు వీరారెడ్డి తండ్రి కూతురు వీరభద్ర రెడ్డి దశదిన కర్మ కు సోమవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై వీరభద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ సీనియర్ నాయకులు మల్లయ్య మనీష్ రంజిత్ ఎర్ర రాజు కాటి హరీష్ గణేష్ ఫడిదం హరికృష్ణ ఉప్పలయ్య రమేష్ లక్ష్మీ నరసయ్య శ్రీనాథ్ బానోతునరేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి





**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ ప్రతినిధి,17మార్చి,తరంగాలు:** ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆలయ అధికారులు,పాలకవర్గానికి సూచించారు.సోమవారం ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కు అర్చకులు స్వామి వారి ఆశీర్వచనం అందజేశారు.తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి,డైరెక్టర్లు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి,హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ గడ్డం శివరాం ప్రసాద్,మార్క రాజు,చిర్ర రాము,వీసం సురేందర్ రెడ్డి,సంతోష్,గడ్డం అరుణ్, వరుణ్,సుమంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న ఎల్ హెచ్ పీ ఎస్ నాయకులు

**-రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు సహాయం.**

**-కంబాలపల్లి వద్ద బండి నుంచి కిందపడి గాయపడిన ముస్లిం మహిళ ను చేరదీసి మానవత్వం చాటుకున్న... ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమ నాయక్.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 17 (తరంగాలు)** ఒక ఉదాహరణ నిలిచారు మానుకోటకు వస్తుండగా, దామరవంచ గ్రామానికి చెందిన యాకుబు భాష తల్లి రజియా బేగం ప్రమాదవశాత్తు కంబాలపల్లి వద్ద బండి నుంచి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలుపాలయ్యారు. ఎండ తీవ్రతకు ఆమె అచేతనంగా పడిపోయారు. ఎల్ హెచ్ పీ ఎస్ నేతలు వెంటనే స్పందించి సహాయం.అదే సమయంలో కంబాలపల్లి నుంచి మానుకోటకు వెళ్తున్న ఎల్ హెచ్ పీ ఎస్ నేతలు భీమ నాయక్, మంగీలాల్ నాయక్, లాకావత్ రామచందర్ నాయక్ అక్కడికి చేరుకుని మానవతా హృదయంతో స్పందించారు. ఎండలో అచేతనంగా ఉన్న ఆమెను నీడకు తీసుకెళ్లి, ఆమె పరిస్థితిని అంచనా వేసి తక్షణమే 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. హాస్పిటల్‌కి తరలింపు– ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డ మహిళ అంబులెన్స్ తక్కువ సమయానికే అక్కడికి చేరుకుని గాయపడిన రజియా బేగంను సమీపంలోని ఆసుపత్రికి తరలించింది. వైద్యులు ఆమెకు తగిన చికిత్స అందించారు. ప్రాణాపాయం లేకపోవడంతో కుటుంబ సభ్యులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.ప్రశంసలు అందుకున్న ఎల్ హెచ్ పీ ఎస్ నాయకులుసమాజంలో మానవత్వం ఇంకా జీవంతో ఉందని నిరూపించిన భీమ నాయక్, మంగీలాల్ నాయక్, రామచందర్ నాయక్ లాంటి నాయకులు అభినందనీయులు. ప్రజలు, స్థానిక పెద్దలు వీరి సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఈ సంఘటన మరెందరికైనా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సహాయసహకారమే మానవత్వానికి నిదర్శనం.ఈ సంఘటన మళ్లీ ఒకసారి మానవ సహాయసహకారాల ప్రాముఖ్యతను చాటిచెప్పింది. సంఘంలో ఈ రకమైన సంఘటనలు మనిషి మనిషికీ అండగా నిలబడాలనే విషయాన్ని మరింత గాఢంగా తెలియజేస్తాయి.

# ప్రభుత్వ అనుమతులు లేని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

**-రైస్ మిల్లుల యజమాన్యాలపై కలెక్టర్ కు ఫిర్యాదు**

**-రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి వల్లందాస్ కుమార్**




**వర్ధన్నపేట ప్రతినిధి,17మార్చి,తరంగాలు:** రైస్ మిల్లుల యజమాన్యాలపై రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫిర్యాదు చేశారు.వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న కొంతమంది రైస్ మిల్లుల యజమాన్యాలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా రైస్ మిల్లులు నడుపుతున్నారని, అలాంటి అక్రమ రైస్ మిల్లుల యజమాన్యాలను గుర్తించి వెంటనే వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ కు రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫిర్యాధు చేసినట్టు తెలిపారు.ఇల్లంద వ్యవసాయ మార్కెట్ పరిధిలో 26 రైస్ మిల్లులు ఉన్నప్పటికీ ఇందులో కేవలం మూడు రైస్ మిల్లుల యజమాన్యాలు మాత్రమే ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకున్నారని, మిగతా 23 రైస్ మిల్లుల యజమాన్యాలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లులను నడుపుతున్న రైస్ మిల్లుల యజమాన్యంతో సంబంధిత అధికారులు కుమ్మక్కై చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ప్రభుత్వం నుండి అనుమతులు లేని రైస్ మిల్లుల యజమాన్యాలు ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కు వచ్చే ఆదాయానికి గండికొడుతూ ప్రభుత్వానికి ఎలాంటి పనులు చెల్లించకుండా మిల్లు యజమాన్యాలు దళారి వ్యవస్థను సృష్టించుకొని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ ను రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లులను గుర్తించి సీజ్ చేసి మిల్లుల యజమానులపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి ఏప్రిల్ నెలలో రాబోవు రబీ సీజన్ కు ప్రభుత్వం నుండి అనుమతులు లేని రైస్ మిల్లులకు సిఎంఆర్ ను నిలిపి వేయాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటికి వస్తాయని ఆయన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.